# సాక్షి
# అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం । 19 । ఏప్రిల్ । 2023






## వేడుకగా గంగాలమ్మ పండగ

రాజవొమ్మంగి మండలంలో గ్రామ గ్రామాన గంగాలమ్మ పండగను మంగళవారం గిరిజనులు వేడుకగా జరుపుకున్నారు. 8లో



## ‘ఉపాధి’కి కేంద్రం తూట్లు

ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో సగానికిపైగా నిధులు కోత విధించి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచిందని వామపక్షాలు విమర్శించాయి. 8లో



## అవగాహనతోనే నివారణ

అవగాహనతో ముందు జాగ్రత్తలు పాటించడం ద్వారా అగ్నిప్రమాదాలను నివారించవచ్చని ఆశాఖ అధికారులు సూచించారు. 8లో




## న్యూస్‌రీల్

### నేడు శ్రీప్రకాష్‌లో ‘కేరింతలు’ కార్యక్రమం

- ముఖ్య అతిథిగా సాక్షి సంపాదకులు వి.మురళి

పాయకరావుపేట: స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థల్లో బుధవారం ‘కేరింతలు 2023’ కార్యక్రమం జరగనుంది. ఎల్‌కేజీ నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న సుమారు 800 మంది విద్యార్థులతో ఆంధ్రవైభవాన్ని కీర్తిస్తూ మన సంస్కృతి, సంప్రదాయాలను నృత్య, నాటక, గేయ రూపంలో ప్రదర్శించనున్నట్టు విద్యాసంస్థ సీనియర్ ప్రిన్సిపాల్ ఎం.వి.ఎస్.మూర్తి తెలిపారు. మన చిట్టి గేయాలు, మన దేవాలయాలు, మన పండుగలు, మన ఆటలు, మన నృత్యాలు, మన నాయకులు, మన కవులు, మన జాతరలు, మన వృత్తులు, మన దేశం, మన జెండా గురించి చిన్నారులు ఈ కేరింతలు కార్యక్రమం ద్వారా తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాక్షి దినపత్రిక సంపాదకులు వర్ధెల్లి మురళి, గౌరవ అతిథిగా డెక్కన్ ఫైన్ కెమికల్స్ మాన్యుఫ్యాక్చరింగ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.ఆనందరావులు హాజరవుతున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.

### పాడేరు ఐటీడీఏ పీవోకు అభినందనలు



పీవో అభిషేక్‌ను సత్కరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తదితరులు

సాక్షి,పాడేరు: ఇటీవల ఐటీడీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వి.అభిషేక్‌ను అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు అభినందనలు తెలిపారు. అరకు నియోజకవర్గంలోని పార్టీ నేతలతో కలిసి పీవోను సత్కరించారు.

### ఆకట్టుకున్న స్టాళ్లు



ఐసీడీఎస్ అధికారులు ఏర్పాటు చేసిన స్టాళ్లు

చింతపల్లి రూరల్: ముత్యాలమ్మ జాతర సందర్భంగా మండల కేంద్రంలో వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకుంటున్నాయి. ఐసీడీఎస్, జీసీసీ, వ్యవసాయశాఖ అధికారులు ఏర్పాటు చేసిన స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఐసీడీఎస్ అధికారులు చిరుధాన్యాలతో తయారు చేసిన తినుబండారుల విక్రయాలు జోరుగా సాగాయి. విద్యుత్ దీపాల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### ఐదుగురికి కోవిడ్



రాజవొమ్మంగి: స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం 11 మందికి కోవిడ్ పరీక్షలు నిర్వహించగా నలుగురికి పాజిటివ్ నిర్ధారణ అయినట్టుగా వైద్యాధికారి లిఖిత తెలిపారు. జడ్డంగి పీహెచ్‌సీ పరిధిలో ఇరువురికి కోవిడ్ పరీక్షలు చేయగా ఒకరికి పాజిటివ్ నిర్ధారణ అయిందని డాక్టర్ సుజి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాజిటివ్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శానిటైజర్ వినియోగించడంతోపాటు, సామాజిక దూరం పాటించాలని వారు కోరారు.

**ఆశ్రమ విద్యార్థినికి..**

జి.మాడుగుల: మండలంలో బందవీధి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలిక ఆశ్రమోన్నత పాఠశాలలో మంగళవారం ఆరుగురు విద్యార్థినులకు కోవిడ్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఒకరికి పాజిటివ్ నిర్ధారణ అయినట్టు పీహెచ్‌సీ వైద్యాధికారి రవిచంద్రశేఖర్ తెలిపారు. ఆమెను పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించినట్టు ఆయన పేర్కొన్నారు.

# వ్యాధుల రహిత మన్యంగా..

- ప్రభుత్వం ముందస్తు చర్యలు
- ఎంపిక చేసిన గ్రామాల్లో దోమల నివారణ మందు పిచికారీ
- వచ్చే నెల 31నాటికి పూర్తిచేసేలా లక్ష్యం
- ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ సుమిత్‌కుమార్



వంట్లమామిడిలో ఓ గిరిజనుడి ఇంటిలో దోమల నివారణ మందు పిచికారి చేయిస్తున్న సిబ్బంది

సాక్షి,పాడేరు: జిల్లా వ్యాప్తంగా కీటక జనిత వ్యాధుల నివారణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుస్తుగా చర్యలు చేపట్టింది. మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా తదితర ప్రాణాంతక వ్యాధులకు కారణమైన దోమల వ్యాప్తిని అరికట్టేందుకు తొలిదశగా దోమల నివారణ మందు పిచికారి పనులకు మలేరియా, వైద్య ఆరోగ్యశాఖలు శ్రీకారం చుట్టాయి. వ్యాధుల రహిత మన్యంగా తీర్చిదిద్దేందుకు సంకల్పించాయి.

- దోమల వ్యాప్తిని వివిధ దశల్లో నాశనం చేసే ఏసీఎం 5శాతం మందును ఏటా మలేరియా శాఖ అధికారులు ఉపయోగిస్తుంటారు.
- మలేరియా జ్వరాల తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాలతో పాటు వ్యాధులు ప్రబలే హైరిస్కు గ్రామాలను అధికారులు ముందుగానే గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో దోమల నివారణ మందును ప్రతీ నివాసంలోనూ ఇంటి, బయట పిచికారీ మొదలు పెట్టారు. ఈ ప్రక్రియ సత్ఫలితాలను ఇస్తోంది. దీని వల్ల మలేరియా, ఇతర కీటక జనిత వ్యాధులు భారీ తగ్గినట్టు అధికారులు చెబుతున్నారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో జిల్లావ్యాప్తంగా 700 మలేరియా కేసులు నమోదు అయినప్పటికీ ఒక్క మరణం కూడా సంభవించకపోవడాన్ని వారు ఉదహరిస్తున్నారు.

**ఎంపిక చేసిన 1403 గ్రామాల్లో..**

జిల్లాలోని 62 ప్రాథమిక ఆరోగ్య ఉన్నాయి. వీటిలో రాజవొమ్మంగి, జడ్డంగి, ఇందుకూరుపేట పీహెచ్‌సీల పరిధిలో మలేరియా ప్రభావం పెద్దగా లేదు. మిగతా 59 పీహెచ్‌సీల పరిధిలో గత మూడేళ్లలో మలేరియా కేసులు నమోదైన గ్రామాలు, వ్యాధులు ప్రబలిన (హైరిస్క్) 1403 గ్రామాలను ఎంపిక చేశారు. వీటి పరిధిలో 1,24,959 నివాస గృహాల్లో దోమల నివారణ మందుకు పిచికారీ చేసేందుకు వైద్యారోగ్య, మలేరియా శాలు నిర్ణయించాయి.

- దోమలను లార్వా దశ నుంచే నాశనం చేసేందుకు అల్ఫా సైఫర్ మెత్రిన్ (ఏసీఎం) 5శాతం మందును ఈ ఏడాది కూడా పిచికారీకి ఉపయోగిస్తున్నారు.
- వచ్చే నెల 31వ తేదీ నాటికి అన్ని గ్రామాల్లో మొదటి దశ దోమల నివారణ మందును పిచికారీ చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకు గాను 1422 మంది కూలీలను ఏర్పాటుచేశారు.
- ప్రతీ నివాసంలోనూ దోమల నివారణ మందును ఇంటి లోపల, బయట, పరిసరాల్లో పిచికారీని తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. గ్రామ సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు, ఆశా కార్యకర్తలు కూడా దోమల నివారణ మందు పిచికారి పనులను పర్యవేక్షిస్తున్నారు. 1403 మలేరియా ప్రభావిత గ్రామాల్లో దోమల నివారణ మందు పిచికారి చేయడం ద్వారా 2,36,885 మందికి దోమకాటు, కీటక జనిత వ్యాధుల బెడద తప్పే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ఆగస్టు,సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో రెండవ విడత దోమల నివారణ మందు పిచికారి పనులు చేపడతారు.

### ప్రతీ నివాసంలో పిచికారి తప్పనిసరి



జిల్లాలోని ఎంపికచేసిన మలేరియా ప్రభావిత గ్రామాల్లో దోమల నివారణ మందు పిచికారి పనులు శతశాతం జరిగేలా చర్యలు చేపట్టాం. ప్రతీ నివాసంలో ఇంట, బయట పిచికారీ తప్పనిసరి. దోమల నివారణ మందు పిచికారీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలిచ్చాం. ఈ విషయంలో బాధ్యతగా పని చేయాల్సిందే.

– సుమిత్‌కుమార్, కలెక్టర్, పాడేరు

## నేడు సీఎం వైఎస్ జగన్ రాక

- ఎయిర్‌పోర్టులో ట్రాన్సిట్ హాల్ట్
- హెలికాప్టర్‌లో శ్రీకాకుళం జిల్లాకు..



మహారాణిపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి బుధవారం విశాఖ వస్తున్నారు. ఉదయం 9.20 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. 9.30 గంటలకు హెలికాప్టర్‌లో శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట బయలుదేరుతారు. మూలపేట పోర్టు నిర్మాణానికి శంకుస్థాపనతోపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు సీఎం విశాఖ విమానాశ్రయం చేరుకుంటారు. ఇక్కడ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం బయలు దేరుతారు.

## ట్రైకార్ డైరెక్టర్‌గా సరస్వతి నియామకం



కొయ్యూరు: ఏపీ గిరిజన సంక్షేమ ఆర్థికాభివృద్ధి సంస్థ (ట్రైకార్) డైరెక్టర్‌గా మండలంలోని నడంపాలెంకు చెందిన సుమర్ల సరస్వతిని నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆమె పదవీ కాలం రెండేళ్లు ఉంటుందని పేర్కొన్నారు.

# విధులపట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు

- ఐటీడీఏ పీవో అభిషేక్ హెచ్చరిక
- లంబసింగి పీహెచ్‌సీలో తనిఖీలు
- విధుల్లో లేని ఇద్దరు వైద్యాధికారుల నుంచి వివరణ
- గైర్హాజరైన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలకు నిర్ణయం



పీహెచ్‌సీలో తనిఖీ చేస్తున్న ఐటీడీఏ పీవో అభిషేక్



వంజరిలో పర్యటిస్తున్న ఐటీడీఏ పీవో అభిషేక్

చింతపల్లి రూరల్: విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్ హెచ్చరించారు. మంగళవారం ఆయన మండలంలో లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు విధుల్లో లేకపోవడంపై ఆయన అసహనం వ్యక్తంచేశారు. వైద్యాధికారులు మారమ్మ, నీరజ స్వయంగా పాడేరు వచ్చి వివరణ ఇవ్వాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఓపీ రిజిస్టర్, ప్రసవాలు, అంబులెన్సు సేవలు, వార్డులను తనిఖీ చేశారు. ప్రసవాల సంఖ్య సంఖ్య తక్కువ ఉండటాన్ని గుర్తించారు. దిగువ స్థాయి ఉద్యోగులు సైతం విధులకు హాజరుకాకపోవడాన్ని సీరియస్‌గా తీసుకున్న ఆయన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ప్రాథమిక, ఏరియా ఆస్పత్రులో వైద్యులు అన్ని వేళల్లో అందుబాటులో ఉండాల్సిందేనన్నారు. కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం జాతీయ రహదారి516ఈ నిర్మాణంలో నష్టపోయిన వారితో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా పరిహారం అందేలా చూస్తామని వారికి హామీ ఇచ్చారు. రహదారి విస్తరణలో భూములు, ఇళ్లు, దుకాణాలు, పంట భూములు కోల్పోతున్న వారి వివరాలు తెలుసుకున్నారు. తహసీల్దార్ ఎస్ఎల్‌వీ ప్రసాద్ పాల్గొన్నారు.

జి.మాడుగుల: చింతపల్లి, జి.మాడుగుల మండలాల్లోని పలు గ్రామాల్లో మంగళవారం జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 516ఈ)కి సేకరించిన భూములకు సంబంధించి ఐటీడీఏ పీవో, పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ మంగళవారం విచారణ నిర్వహించారు. జి.మాడుగుల మండలంలో వంజరి, పెద్దకిల్తారి గ్రామాల్లో నిర్వహించిన సివిల్ కోర్టులో అక్కడికక్కడే భూసమస్యలను పరిష్కరించారు. రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు పాల్గొన్నారు.

# అరోహన్ సేవలు అభినందనీయం



విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలిసి థింసా నృత్యం చేస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవాత్సవ



జ్యోతిప్రజ్వలన చేసి డిజిటల్ గదులను ప్రారంభిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవాత్సవ

- అసిస్టెంట్ కలెక్టర్ అమతోష్ శ్రీవాత్సవ

అనంతగిరి: గిరిజన ప్రాంతంలోని విద్య, ఆరోగ్యం, జీవనోపాధికి అరోహన్ సంస్థ చేపడుతున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని అసిస్టెంట్ కలెక్టర్ అషుతోష్ శ్రీవాత్సవ అన్నారు. మండలంలోని టోకూరు, బొర్రా పంచాయతీల్లో బాలికల పాఠశాల, బాలురు పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ నిమిత్తం డిజిటల్ గదులను అరోహన్ సంస్థ ఏర్పాటు చేసింది. వీటిని మంగళవారం అసిస్టెంట్ కలెక్టర్ అషుతోష్ శ్రీవాత్సవ ప్రారంభించారు. ముందుగా ఆయన విద్యార్థులతో కొంతసేపు సరదగా గడిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులతో కలిసి థింసా నృత్యం చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవాత్సవ మాట్లాడుత ప్రస్తుతకాలంలోని కంప్యూటర్‌పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు.

గిరిజన ప్రాంతంలోని అరోహన్ సంస్థ మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని, అందుకు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడబ్ల్యూవో వెంకటరమణ, సర్పంచ్ మోస్య, అరోహన్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల ఆందోళన




ఆందోళన చేస్తున్న పోలవరం నిర్వాసితులు

చింతూరు: తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో గిరిజనేతర పోలవరం నిర్వాసితులు మంగళవారం స్థానిక ఐటీడీఏ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులకు ఇస్తున్న మాదిరిగానే గిరిజనేతరులకు కూడా ఇంటిస్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఇటీవల అర్ధంతరంగా నిలిపివేసిన సర్వేను తక్షణమే నిర్వహించాలని కోరారు. పోలవరం ముంపునకు గురవుతున్న ఇతర ప్రాంతాల వారికి కల్పించిన అన్ని సౌకర్యాలను ఈ ప్రాంత వాసులకు కూడా వర్తింపజేయాలని వారు పేర్కొన్నారు. ఈమేరకు వారు ఐటీడీఏ పీవో సూరజ్ ధనుంజయ్ గనోరేకు వినతి పత్రం అందజేశారు. ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తామని వారికి పీవో హామీ ఇచ్చారు. సీపీఎం నాయకులు సీసం సురేష్, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, పల్లపు వెంకట్, గిరిజనేతర నిర్వాసితులు పాల్గొన్నారు.

# సక్రమంగా పంచాయతీ రికార్డుల నిర్వహణ

- లేకుంటే చర్యలు
- ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి
- జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు



సుజనకోటలో పంచాయతీ రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు

ముంచంగిపుట్టు: గ్రామ పంచాయతీల రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు హెచ్చరించారు. మంగళవారం ఆయన మండలంలోని సుజనకోట గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ రికార్డులను పరిశీలించారు. వీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. తాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్య సమస్యలపై దృష్టి పెట్టాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో పలు సూచనలు చేశారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. వేసవి నేపథ్యంలో నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పారిశుధ్య సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. చెత్తకుండీలు ఏర్పాటుచేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పంచాయతీల్లో చేపట్టే ప్రతి పని రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. రికార్డుల నిర్వహణలో ఎటువంటి లోపాలున్నా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచంచారు. ఎంపీడీవో రమేష్, ఈవోపీఆర్డీ చిన్నాన్న పాల్గొన్నారు.

# తగ్గేదే లే!



- అనకాపల్లి జిల్లా కోటవురట్లలో 44.4 డిగ్రీలు
- పద్మనాభం, గంభీరంలో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- అల్లూరి జిల్లాలో 40 డిగ్రీల పైగా నమోదు
- ఉమ్మడి విశాఖలో కొనసాగుతున్న సెగలు
- మరో మూడు రోజులు వడగాడ్పులు

సాక్షి, విశాఖపట్నం: ఎండలు యథావిధిగా మండుతున్నాయి. వడగాడ్పులు తగ్గేదే లే అంటున్నాయి. పైగా రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తున్నాయి. ఏప్రిల్ నెలలో సరికొత్త రికార్డును సృష్టిస్తున్నాయి. తీవ్ర ఎండలు, వడగాడ్పుల ధాటికి జనం విలవిల్లాడుతున్నారు. బయటకు రావాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వచ్చిన వారు వడదెబ్బకు గురవుతున్నారు. వారం రోజుల నుంచి వేసవి తాపం అదుపు తప్పుతూనే ఉంది. మంగళవారం కూడా అంతకుమంచి ఉష్ణతీవ్రత వెదజల్లింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఏప్రిల్‌లో తొలిసారిగా 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదై రికార్డు నెలకొల్పింది. సాధారణంగా ఏప్రిల్‌లో ఉమ్మడి విశాఖ జిల్లాలో 40 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదు కావడం అరుదు. అలాంటిది వారం, పది రోజుల నుంచి విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పలుచోట్ల 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. మంగళవారం అనకాపల్లి జిల్లా కోటవురట్లలో 44.4 డిగ్రీలు, దేవరాపల్లిలో 44.1, విశాఖపట్నం జిల్లా పద్మనాభంలో 44.04, ఆనందపురం మండలం గంభీరంలో 44 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదై తమ ప్రతాపాన్ని చూపించాయి. ఇవి సాధారణకంటే 4–6 డిగ్రీలు అధికం. మరో మూడు రోజులు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ వడగాడ్పులు కొనసాగుతాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని, ఒకవేళ తప్పనిసరై వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని వీరు సూచిస్తున్నారు.

**మంగళవారం నమోదైన ఉష్ణోగ్రతలు ఇలా.. (డిగ్రీల్లో)**

| జిల్లా | ప్రాంతం | ఉష్ణోగ్రత |
|---|---|---|
| అనకాపల్లి | కోటవురట్ల | 44.40 |
| అనకాపల్లి | దేవరాపల్లి | 44.10 |
| విశాఖపట్నం | పద్మనాభం | 44.04 |
| విశాఖపట్నం | గంభీరం | 44.00 |
| అనకాపల్లి | గాదిరాయి | 43.54 |
| అనకాపల్లి | రావికమతం | 43.45 |
| అనకాపల్లి | చోడవరం | 43.53 |
| అనకాపల్లి | సబ్బవరం | 43.09 |
| అల్లూరి | ఎర్రంపేట | 42.63 |
| అల్లూరి | కూనవరం | 42.44 |
| అల్లూరి | గంగవరం | 42.15 |
| విశాఖ | సింహాచలం | 41.60 |
| విశాఖ | ములగాడ | 41.46 |

## భక్తిశ్రద్ధలతో ఘటాల ఊరేగింపు



ఘటాలతో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

చింతపల్లి: ముత్యాలమ్మ జాతర సందర్భంగా మంగళవారం అమ్మవారి ఘటాలను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఊరేగింపుగా సతకంపట్టు వద్దకు తీసుకువెళ్లారు. అంతకముందు ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆమె ముత్యాలమ్మ ఆలయ ధర్మకర్త సుర్ల అప్పారావు ఇంటి వద్ద నుంచి అమ్మవారి ఘటాలను భారీ ఊరేగింపుగా తీసుకువచ్చారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ అనూషదేవి, సర్పంచ్ పుష్పలత, ఎంపీటీసీలు ధారలక్ష్మి, జయలక్ష్మి ఘటాలను సతకంపట్టుకు తీసుకువెళ్లారు.

### పీఎంశ్రీతో పాఠశాలల అభివృద్ధికి ఊతం

- సూళ్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం
- తొలివిడత జాబితా విడుదల

8లో

## భానుడి ప్రతాపం..
# వర్షంతో ఉపశమనం



పాడేరులో కురుస్తున్న వర్షం

సాక్షి, పాడేరు: ఒక పక్క జిల్లాలో ఎండలు విజృంభిస్తుండగా పాడేరులో మంగళవారం ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. ఆ తరువాత నుంచి ఒక్కసారిగా వాతావరణం చల్లగా మారిపోయింది. దీంతో వేసవి తాపం నుంచి ఉపశమనం పొందారు. ఈదురు గాలులకు పాడేరు–జి.మాడుగుల రోడ్డులోని కలెక్టర్ బంగ్లా సమీపంలో భారీ తురాయి చెట్టు కూలడంతో అక్కడే ఉన్న రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. అదే సమయంలో కారుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. రోడ్డుకు అడ్డంగా కూలడం వల్ల సాయంత్రం వరకు ట్రాఫిక్ సమస్య తలెత్తింది. దీంతో పాతపాడేరు, నక్కల పుట్టు మీదుగా వాహనాలు రాకపోకలు సాగించాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు చెట్టును తొలగించడంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారమైంది.



రోడ్డుకు అడ్డంగా నేలకూలిన తురాయిచెట్టు



కొడేలిలో వడగళ్లు

**హుకుంపేటలో వడగళ్ల వాన**

హుకుంపేట: మండలంలో అడ్డుమండ, భారమసి, కోట్నాపల్లి, గూడ, శోభకోట, మఠం, మట్టుజోరు, తీగలవలస పంచాయతీల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసింది. పొలాల్లో నీరు చేరింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

## క్లుప్తంగా

### వెంకీమామ న్యూ లుక్



కొమ్మాది: విక్టరీ వెంకటేష్ న్యూ లుక్‌లో అదరగొట్టారు. సైంధవ్ సినిమాకు కోసం వెంకీ ఇలా రెడీ అవ్వగా.. ఈ గెటప్‌కు అభిమానులు ఫిదా అవుతున్నారు. బీచ్‌రోడ్డులోని ఓ రిసార్ట్‌లో వెంకటేష్ ఇలా కనిపించడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.

### వాహనాలకు వేలం రేపు

అరకులోయ రూరల్: స్థానిక ఎక్సైజ్ శాఖలో వివిధ కేసుల్లో పట్టుబడిన నాలుగు ఆటోలకు, ఒక ద్విచక్ర వాహనానికి ఈ నెల 20న బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ గణపతిబాబు మంగళవారం తెలిపారు. ఆసక్తిగల వారు వేలంలో పాల్గొనాలని, పూర్తి సమాచారం కోసం 9440902393, 6281322458 సంప్రదించాలని కోరారు.

### అవగాహనతోనే నివారణ

పాడేరు రూరల్: అగ్నిప్రమాదాలు సంభవిస్తే అలసత్వం చేయకుండా సమీపంలో అగ్నిమాపక కేంద్రానికి వాస్తవ సమాచారాన్ని చేరవేయాలని, తర్వాత కొంతమేర నష్టాన్ని పూడ్చే అవకాశం ఉందని జిల్లా అగ్నిమాపక శాఖాధికారి కేపీ నాయుడు తెలిపారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఐదో రోజు మంగళవారం పాడేరు పట్టణంలోని హెచ్‌పీ పెట్రోల్ బంకు, ఇండేన్ గ్యాస్ గొడౌన్లలో మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాథమికంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది లక్ష్మణ్‌రావు, బాలకృష్ణ, క్రాంతికుమార్, మోహన్‌బాబు, కొండలరావు, రాంబాబు, శివయ్య పాల్గొన్నారు.

### ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరేందుకు అవకాశం

ఆరిలోవ: విశాఖ వేలీ స్కూల్ సమీపంలోని ప్రభుత్వ ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందడానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ రవి తెలిపారు. ఫుడ్ ప్రొడక్షన్ అండ్ పెటిసరీ, బేకరీ అండ్ కన్‌ఫెక్షనరీ కోర్సుల్లో ఒక ఏడాది చదువుతో పాటు ఆరు నెలల పాటు ప్రాక్టికల్స్ ఉంటాయన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు జూలై 25లోపు దరఖాస్తులు చేసుకోవాలని, వివరాలకు 0891- 2553883, 2952083 సంప్రదించాలని సూచించారు.

# పీఎంశ్రీతో పాఠశాలల అభివృద్ధికి ఊతం

- స్కూళ్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం
- తొలివిడత జాబితా విడుదల



విశాఖ విద్య : విద్యారంగం అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం సైతం ఇతోధికంగా సాయం అందించేందుకు ముందుకు వచ్చింది. నాడు–నేడు కార్యక్రమంతో పాఠశాలల రూపురేఖలు మార్చేసిన తీరు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఇదే క్రమంలో జాతీయ విద్యా విధానం అమలుపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, పాఠశాలల విలీన ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఏ ఒక్క స్కూల్ కూడా మూతపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్న తీరును మెచ్చిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పాఠశాలల అభివృద్ధికి పీఎం శ్రీ (ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం కింద నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన జాబితాను కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం వెల్లడించింది.

**జిల్లాలో 16 పాఠశాలలకు చోటు**

పీఎం శ్రీ కింద జిల్లాలో 16 పాఠశాలలు తొలి విడత జాబితాలో చోటు దక్కించుకున్నాయి. గూడెం కొత్తవీధి మండలం జీటీడబ్ల్యూ బాలికల ఆశ్రమ పాఠశాల, రింతాడ, జి.మాడుగుల ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ బాలురు, హుకుంపేట మండలంలోని, జీటీడబ్ల్యూ బాలికల ఆశ్రమ పాఠశాల, పెదగరువు, కొయ్యూరు మండలంలోని జీటీడబ్ల్యూ ఆశ్రమ బాలుర పాఠశాల, కొయ్యూరు–1, పెదబయలు మండలం పెదబయలు ఆశ్రమ బాలుర పాఠశాల, అనంతగిరి మండలం చిలకలగెడ్డ బాలుర ఆశ్రమ స్కూల్, కూనవరం మండలంలోని కూనవరం ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్, మారేడుమిల్లి గిరిజన రెసిడెన్షియల్ స్కూల్ ఎంపికైంది. పాడేరు మండలంలోని తలారిసింగి బాలుర ఆశ్రమ స్కూల్, రంపచోడవరం రెసిడెన్షియల్ స్కూల్, అరకువ్యాలీ మండలంలో రావర్లగూడ బాలుర ఆశ్రమ పాఠశాల, చింతూరు మండలంలోని నర్సింహపురం గిరిజన బాలికల హైస్కూల్, గంగవరం మండలంలో కె.గంగవరం ఆశ్రమ స్కూల్, అడ్డతీగల మండలంలోని అడ్డతీగల గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, చింతపల్లి మండలంలోని గిరిజన బాలికల ఆశ్రమ స్కూల్ చింతపల్లి, డుంబ్రిగుడ మండలంలోని బాలికల గిరిజన సంక్షేమ ఆశ్రమ స్కూల్ డుంబ్రిగుడ చోటు దక్కించుకున్నాయి.

**మౌలిక వసతుల పెంపు**

పీఎం శ్రీ కింద జిల్లాలో ఎంపికైన 16 పాఠశాలల్లో మౌలిక వసతుల పెంపునకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుంది. ఎంపికైన పాఠశాలల్లో ఏ మేరకు పనులు చేపట్టాలనే దానిపై జిల్లా స్థాయి కమిటీ ప్రతిపాదనలు రూపొందిస్తుంది. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల నుంచి జిల్లా విద్యాశాఖాధికారులకు ఆదేశాలు అందాయి.

# శరవేగంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి

- నేడు రూ.4 వేల కోట్లతో నిర్మించే మూలపేట పోర్టుకు సీఎంతో శంకుస్థాపన
- 2025 కల్లా భోగాపురం ఎయిర్‌పోర్టులో తొలి విమానం
- స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకం
- మంత్రి గుడివాడ అమర్‌నాథ్



సాక్షి, విశాఖపట్నం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ఉత్తరాంధ్రలో పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెడుతుందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రజలకు మేలు జరిగేలా శ్రీకాకుళంలో బుధవారం రూ.4 వేల కోట్లతో మూలపేట పోర్టు నిర్మాణంతో పాటు బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్, హిరమండలంలో వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మంత్రి మంగళవారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. ఉత్తరాంధ్రలో బుధవారం చారిత్రక ఘట్టానికి అంకురార్పణ జరగబోతోందని, పూర్తిగా వెనుకబడిన ప్రాంతమైన శ్రీకాకుళం జిల్లా పారిశ్రామికంగా, ఆర్థికంగా పరిపుష్టి చెందాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేపడుతున్న చర్యలు సఫలీకృతం కాబోతున్నాయని చెప్పారు. మూలపేట పోర్టు తొలిదశలో రూ.3000 కోట్లతో నాలుగు బెర్తులను నిర్మిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం భావనపాడు పోర్టు నిర్మిస్తామని మోసం చేసిందని, కానీ సీఎం జగన్ పోర్టు నిర్మిస్తామని ఇచ్చిన హామీని వాస్తవ రూపంలోకి తెస్తున్నారని చెప్పారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తికావొస్తోందని, ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో రూ.170 కోట్లతో మరో ఫిషింగ్ హార్బర్ నిర్మించనున్నట్లు తెలిపారు. మూలపేట పోర్టు, సిక్స్ లేన్ల హైవే నిర్మాణం పూర్తయితే శ్రీకాకుళం జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. బందరు, రామాయపట్నం పోర్టుల నిర్మాణాన్ని మరింత వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రామాయపట్నం పోర్టుకు ఈ ఏడాది డిసెంబరు లేదా వచ్చే ఏడాది జనవరిలో తొలి నౌక వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విశాఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సులో వచ్చిన ఎంవోయూలు ఒక్కొక్కటిగా కార్యరూపం దాలుస్తున్నాయని చెప్పారు. ఇప్పటికే 99 సంస్థలు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చాయని తెలిపారు.

**3న భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు శంకుస్థాపన**

రూ. 3,500 కోట్లతో నిర్మించే భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు వచ్చే నెల 3న సీఎం వైఎస్ జగన్ శంకుస్థాపన చేస్తారని మంత్రి చెప్పారు. 2025 సంవత్సరం నాటికి మొదటి విమానం భోగాపురం ఎయిర్‌పోర్టులో దిగాలన్నదే సీఎం ఆకాంక్ష అని చెప్పారు.

**స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వమే నడపాలి**

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించకూడదన్నదే తమ ప్రభుత్వ విధానమని చెప్పారు. ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కార్మికులు చేపడుతున్న ఉద్యమాలకు రాష్ట్ర ప్రభుత్వం దన్నుగా నిలుస్తుందన్నారు. నష్టాల్లో ఉన్న అనేక పరిశ్రమలను నడుపుతున్న కేంద్ర ప్రభుత్వం.. స్టీల్ ప్లాంట్‌ను నడపడానికి ఎందుకు వెనకాడుతోందని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించడానికి కేంద్రం, దాన్ని కొంటామంటూ తెలంగాణ ప్రభుత్వం విశాఖలో అలజడి సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# వేడుకగా గంగాలమ్మ పండగ

రాజవొమ్మంగి: గ్రామ గ్రామానా గంగాలమ్మ పండగను మంగళవారం గిరిజనులు వైభవంగా జరుపుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పుడమి తల్లి తడిసి ముద్దవ్వాలని, నేలలో వేసిన విత్తనాలు మొలకెత్తి పంటలు బాగా పండాలని ఈ పండగను జరుపుకోవడం గిరిజన ఆచార సాంప్రదాయాల్లో ఒక భాగం. రాజవొమ్మంగిలో సర్పంచ్ రమణి నేతృత్వంలో ఈ పండుగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఈత ఆకులతో పందిరి వేసి కళ్లాపీ చల్లి ముగ్గులు అద్ది అలంకరించారు. పాల చెట్టు కొమ్మను నాటి అక్కడే పసుపునీటితో నింపిన గంగాలమ్మ ఘటాన్ని (గరగ / కుండ)ఉంచి పూజలు చేశారు. డప్పువాయిద్యాలతో ఊరేగింపుగా ఘటాన్ని తీసుకొచ్చి గుడిలో ప్రతిష్ఠించిన తర్వాత కళా సాంస్కృతిక కార్యక్రమాలతో పండగను వేడుకగా జరుపుకున్నారు.

చుట్టుపక్కల నుంచి భక్తులు వచ్చి అమ్మవారికి పసుపుకుంకుమలు, గాజులు నూతన వస్త్రాలు సమర్పించి ధూపదీపాలతో మొక్కులు చెల్లించుకున్నారు. రకరకాల పిండివంటలు వండి గంగాలమ్మకు నివేదించిన తర్వాత ప్రసాదం వితరణ గావించారు. ఇళ్ల వద్ద పూలతో పాల కొమ్మను ప్రతిష్ఠించి దీపం వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఫర్నిచర్ స్వాధీనం



స్వాధీనం చేసుకున్న కలపను చూపిస్తున్న డీఎఫ్‌వో

చింతూరు: వై రామవరం మండలం డొంకరాయి నుండి భద్రాచలానికి అక్రమంగా తరలిస్తున్న రూ.లక్ష విలువైన ఫర్నీచర్‌ను మంగళవారం అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. వ్యానులో కలప తరలిస్తున్నారనే సమాచారం మేరకు స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది సింగన్నగూడెం వద్ద అనుమానాస్పదంగా తారసపడిన వ్యానును తనిఖీ చేసినట్టు చింతూరు డీఎఫ్‌వో సాయిబాబ తెలిపారు. వ్యానులో కొండచీపుర్ల అడుగున అక్రమంగా తరలిస్తున్న రెండు మంచాలు, డైనింగ్ టేబుల్ సెట్‌ను స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో రేంజ్ అధికారి మోహిని విజయలక్ష్మి, ఎఫ్ఎస్‌వో అరుణకుమారి, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది రవి, వెంకటేష్, రమేష్, రాజు పాల్గొన్నారు.

# 'ఉపాధి'కి కేంద్రం తూట్లు

ఎటపాక: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో సగానికిపైగా నిధులు కోత విధించి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచిందని వామపక్షాలు విమర్శించాయి. ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా కన్నాపురంలో ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు మాధవరావు మాట్లాడుతూ రోజు రోజుకు చమురు, నిత్యావసరాల ధరలు పెంచుతూ పేదలపై భారం మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతుందని విమర్శించారు. రాము, నాగరాజు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో చందనోత్సవ టికెట్ల విక్రయాలు ప్రారంభం



సింహాచలం యూనియన్ బ్యాంకులో టికెట్‌ను ప్రదర్శిస్తున్న దేవస్థానం ఏఈవో

సింహాచలం : అప్పన్న చందనోత్సవం టికెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఆన్‌లైన్‌లో రూ.300, రూ.1000 టికెట్లను అందుబాటులో ఉంచారు. ఈ నెల 23న జరిగే చందనోత్సవానికి భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో రూ.300 టికెట్టుపై వచ్చే భక్తులకు కూడా స్లాట్‌వారిగా అవకాశం కల్పిస్తుండడంతో ఆన్‌లైన్ విక్రయాలకు డిమాండ్ పెరిగింది. సింహాచలంలోని యూనియన్ బ్యాంక్, స్టేట్‌బ్యాంకుల్లో ఆన్‌లైన్ టికెట్ల విక్రయాలకు అవకాశం కల్పించారు. అయితే తొలిరోజు టెక్నికల్ సమస్య ఎదురవడంతో భక్తులు నిరాశ చెందారు. మధ్యాహ్నం నుంచి రూ.300 టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. రూ.వెయ్యి టికెట్లు ఆన్‌లైన్‌లో పెట్టిన అరగంటకే విక్రయాలు జరిగిపోయాయని కొందరు, అసలు ఆన్‌లైన్ పెట్టలేదని మరికొందరు ఆరోపించారు. దీనిపై దేవస్థానం ఎస్టాబ్లిష్‌మెంట్ ఏఈవో ఆనంద్‌కుమార్‌ను వివరణ అడగ్గా ఉదయం టికెట్ల జారీలో టెక్నికల్ సమస్య వచ్చిన మాట వాస్తవమేనని ఆ తర్వాత సమస్య పరిష్కారమైందన్నారు. రూ.300 టికెట్లు రెండువేలు, రూ.1000 టికెట్లు రెండువేలు తొలిరోజు అందుబాటులో ఉంచామన్నారు.



# వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత నాగేశ్వరరావు మృతి



మండి నాగేశ్వరరావు (ఫైల్)

ముంచంగిపుట్టు : మండలంలో గల సుజనకోట పంచాయితీ కేంద్రానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ మండల సీనియర్ నేత, విశాఖపట్నం హిందుస్థాన్ షిప్ యార్డు రిటైర్డ్ మేనేజర్ మండి నాగేశ్వరరావు (65) మృతి చెందారు. మంగళవారం ఉదయం ఊపిరి తీసుకోవడం ఇబ్బందిగా ఉండడంతో ముంచంగిపుట్టు సీహెచ్‌సీకి బంధువులు తీసుకువచ్చారు. ఆయనను పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని తెలిపి పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య సేవలు పొందుతూ నాగేశ్వరరావు మృతి చెందారు. గిరిజన ప్రాంతం మారుమూల సుజనకోట గ్రామంలో పేద కుటుంబంలో జన్మించిన ఆయన హిందుస్థాన్ షిప్ యార్డు మేనేజర్ స్థాయికి ఎదిగారు. గ్రామానికి, పేదలకు ఎన్నో సేవలు అందిచడంతో పాటు పేద గిరిజన యువకుల చదువులకు ఆర్థిక సహాయం చేసి వారి ఉన్నతికి దోహదపడ్డారు. వైఎస్సార్‌సీపీలో చేరినప్పుడు నుంచి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారు. అందరితో మంచిగా ఉండే ఆయన మృతి చెందడం సుజనకోట గ్రామంతో పాటు మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

- గుండెనొప్పి కారణంతో పాడేరు ఆస్పత్రిలో చేర్పించిన భార్య
- హత్యే అంటున్న మృతుని కుటుంబీకులు
- పోలీసులకు ఫిర్యాదు



విజయ్ మృతదేహం

పాడేరు రూరల్ : అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి మృతుడి కుటుంబీకులు పాడేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబీకులు తెలిపిన వివరాలివి. అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం నేరేడువలస గ్రామానికి చెందిన లొంజా విజయ్(35)కు ముంచంగిపుట్టు మండలం పెదగూడ పంచాయతీ చివుకుచింత గ్రామానికి చెందిన సమరెడ్డి ప్రీతి అనే మహిళతో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక పాప ఉంది. విజయ్ తండ్రి ఉద్యోగ విరమణ చేసి గతంలో మరణించారు. అతనికి వచ్చిన రిటైర్మెంట్ సొమ్ముతో విజయ్, అతని భార్య చోడవరంలో నివాసం ఉంటూ చిన్నపాటి ఫైనాన్స్ వ్యాపారం నడుపుతున్నట్టు తెలిసింది. మంగళవారం ఉదయం విజయ్‌కు గుండెపోటు వచ్చిందని, అతడి భార్య సొంత కారులో పాడేరు జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చి ఆస్పత్రిలో చేర్పించింది. విజయ్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించి మార్చురీకి మృతదేహాన్ని తరలించారు. విషయం తెలుసుకున్న విజయ్ కుటుంబ సభ్యులు పాడేరు జిల్లా ఆస్పత్రికి చేరుకొని బోరున విలపించారు. విజయ్‌కు గుండెపోటు వస్తే స్థానికంగా ఉండే చోడవరం ఆస్పత్రిలో చేర్పించకుండా పాడేరు జిల్లా ఆస్పత్రికి తీసుకురావడమేంటని, అతడి మృతిపై అనుమానాలు ఉన్నాయని మృతుడి కుటుంబీకులు పాడేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి వారి కుటుంబీకులకు అప్పగించామని పాడేరు ఎస్ఐ లక్ష్మణ్ సాక్షికి చెప్పారు.

# చికిత్స పొందుతూ ఖైదీ మృతి



వెంకటరమణ మృతదేహం

ఆరిలోవ : ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రిమాండ్ ఖైదీ మృతి చెందాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. జైలు సూపరింటెండెంట్ ఎస్.రాహుల్ తెలిపిన వివరాల ప్రకారం... పాడేరుకు చెంది న కె.వెంకటరమణ(35) ఎక్సైజ్ కేసులో నిందితుడు. ఈయన కొద్ది రోజులుగా విశాఖ కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉంటున్నాడు. అతను మద్యానికి బానిసయ్యాడు. జైల్‌కు వచ్చినప్పటి నుంచి సైకియాట్రికల్‌గా బాధపడుతున్నాడు. అతనికి శనివా రం అర్ధరాత్రి తీవ్ర జ్వరం వచ్చింది. అదేరోజు ఒంటి గంటన్నర సమయంలో కేజీహెచ్‌కు తరలించా రు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఇదిలా ఉండగా పది రోజుల క్రితం రమణ మరో ఖైదీతో గొడవపడినట్లు సూపరింటెండెంట్ తెలిపారు. ఆ గొడవలో రమణ కంటిపై గాయమైందన్నారు. దీంతో అదేరోజు కేజీహెచ్‌కు తరలించగా అక్కడ వైద్యులు ఓ కంటి ఆస్పత్రికి రిఫర్ చేశారని, అక్కడ ఆరోగ్యశ్రీ ద్వారా కంటికి చికిత్స అందించినట్లు తెలిపారు. దీంతో అతనికి కంటి గాయం నయమైందన్నారు. ఇప్పుడు తీవ్ర జ్వరంతో బాధపడుతూ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సూపరింటెండెంట్ వివరించారు.

**కొట్లాటే మృతికి కారణమా..?**

వెంకటరమణకు తోటి ఖైదీతో పది రోజుల క్రితం జరిగిన గొడవలో కంటిపైన తీవ్ర గాయం కావడంతోపాటు గుండెలపైన కూడా పిడిగుద్దులకు గురైనట్లు తెలిసింది. దీనివల్ల అప్పటికే ఆరోగ్యం బాగాలేని వెంకటరమణ మరింత అనారోగ్యానికి గురై మృతి చెంది ఉంటాడని సమాచారం. ఇదిలా ఉండగా జైల్ లోపల తరుచూ ఖైదీల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇక్కడ సుమారు రెండు నెలల వ్యవధిలో రెండుసార్లు కొట్లాటలు జరిగాయి. గత నెలలో ఇద్దరు ఖైదీల మధ్య జరిగిన కొట్లాటలో ఓ ఖైదీ మరో ఖైదీకి ఇనుప చువ్వతో పొట్టపై పొడిచి గాయపరిచాడు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా

ROSARB శాఖ, రీజనల్ ఆఫీస్, 10-1-44/10 & 11, పీజే ప్లాజా, 4వ అంతస్తు, వి.ఐ.పి రోడ్డు, ట్రైకూన్ హోటల్ ఎదురుగా, విశాఖపట్నం-530003.

### అమ్మకపు ప్రకటన (30 రోజుల నోటీసు)

1) మెస్సర్స్ మాతృశ్రీ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీమతి ఏరెళ్ల తులసి (ఋణగ్రహీత), భర్త. శ్రీ ఇ. లోవరాజు, ప్లాట్ నెం.63 & 64, [illegible] విశాఖపట్నం-530046.
2) శ్రీమతి ఏరెళ్ల తులసి (మేనేజింగ్ పార్ట్‌నర్ / ఋణగ్రహీత), భర్త. శ్రీ ఇ. లోవరాజు, డి.నెం.12-119/1, [illegible], గాజువాక, విశాఖపట్నం-530046.
3) శ్రీ నాగులపల్లి రమేష్ (పార్ట్‌నర్ / ఋణగ్రహీత), తండ్రి. శ్రీ రాము, డి.నెం.12-119/1, [illegible], గాజువాక, విశాఖపట్నం-530046.
4) శ్రీమతి ఎడవాడ అమ్మాజమ్మ (పార్ట్‌నర్ / ఋణగ్రహీత), భర్త. లేటు శ్రీ నానాజి, డి.నెం.58-11-6/7, ఫ్లాట్ నెం.6, మూడవ అంతస్తు, సత్యసాయి నివాస్, కరాస, విశాఖపట్నం-530018.
5) శ్రీ గొర్ల శ్రీనివాస్ (హామీదారు), తండ్రి. సత్యనారాయణ, ఎమ్.ఐ.జి-21, సెక్టార్-6, ఎమ్.వి.పి.కాలనీ, విశాఖపట్నం-17.

అయ్యా !

విషయం : సర్ఫేసి యాక్టు 2002 నందు చెప్పబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) ప్రకారం జారీచేసిన 30 రోజుల నోటీసు

బ్యాంక్ ఆఫ్ బరోడా, రీజనల్ ఆఫీస్ [illegible] ROSARB, విశాఖపట్నం [illegible] మెస్సర్స్ మాతృశ్రీ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్‌నర్, శ్రీమతి ఏరెళ్ల తులసి, శ్రీమతి ఏరెళ్ల తులసి, శ్రీ నాగులపల్లి రమేష్ (పార్ట్‌నర్), శ్రీమతి ఎడవాడ అమ్మాజమ్మ (పార్ట్‌నర్), శ్రీ గొర్ల శ్రీనివాస్ (హామీదారు) [illegible] రూ.84,92,805.08 పై [illegible] + తేది.31.12.2019 నుండి [illegible] తేది.29.09.2022 న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.

[illegible] సెక్షన్ 13(4) [illegible] తేది.19.01.2023 న [illegible] ఆంధ్రప్రభ (తెలుగు) & ది హిందూ (ఇంగ్లీష్) [illegible] తేది.24.01.2023 న ప్రచురించినారు.

[illegible] రూల్సు 2002లోని రూలు 8(6) [illegible]

[illegible] రూ.84,92,805.08 పై [illegible] + తేది.31.12.2019 నుండి [illegible] 30 రోజులలోగా [illegible]

**స్థిరాస్తుల వివరములు**

1) విశాఖపట్నం జిల్లా, [illegible] సర్వే నెం.484/3 [illegible] ప్లాట్ నెం.149 [illegible] 448.39 [illegible] హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.150, దక్షిణం : 40 అడుగుల రోడ్డు, పడమర : 40 అడుగుల రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.148.

2) విశాఖపట్నం జిల్లా, [illegible] సర్వే నెం.484/3 [illegible] ప్లాట్ నెంలు.76 మరియు 77 [illegible] 366.66 [illegible] 306.57 [illegible] హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.75, దక్షిణం : 40 అం॥ రోడ్డు, పడమర : ప్లాట్ నెం.78, ఉత్తరం : ప్లాట్ నెంలు.58 & 59.

3) [illegible] డి.నెం.58-11-6/7 [illegible] 73899/1949 [illegible] 179.66 [illegible] 22.46 [illegible] "శ్రీ సత్య సాయి నివాస్" [illegible] 625 [illegible] ఫ్లాట్ నెం.6 [illegible] మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.6 హద్దులు : [illegible]

[illegible]

(ఎ) [illegible]
(బి) [illegible]
(సి) [illegible]
(డి) ప్రైవేట్ ట్రీటీ

[illegible]

తేది : 15.02.2023
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా